




# CP D.S CHAUHAN CONDUCTED REVIEW MEETING ON RAPE & POCSO ACT CASES

**(Capital Information)**

**Hyderabad**, Jan 20 : CP, Rachakonda D.S Chauhan, IPS has conducted a review meeting on Rape & Sec 4 & 6 of POCSO Act cases. For ensuring speedy disposal of cases of sexual offences under section 376, 376-A, 376-AB, 376B, 376-C, 376-D, 376-DA, 376-DB, or 376 E of IPC and POCSO Act (Sec.4 & 6) by the investigation officers within a period of 60 days from the date of registration of FIR. In Rachakonda Commissionerate a team was setup to monitor the progress of the cases and co-ordinate with all stake-holders in case of any inter-departmental issues causing delay in completion of investigation within the stipulated period of 60 days.

With study increase in conviction rate, Rachakonda secured 12 convictions in 2019, 13 convictions in 2020, 15 convictions in 2021 and 17 convictions in the year 2022.

After conducting frequent review meetings in Rachakonda with IOs and day to day monitoring with all stake-holders. As on 20-01-2023 the total UI cases of Rape & Sec 4 & 6 of POCSO Act cases were decreased from 253 to 63 up to 20.01.2023. thereby achieved 100% result in disposing of cases and received appreciation by State Women Safety wing.

CP, Rachakonda appreciated all IOs for achieving 100% result in disposing of Rape & POCSO Act cases and instructed to finalize pending cases and file Charge sheets in stipulated period.

In this meeting DCP, Women safety wing M. Venkateshwarlu, M. Jagadeesh Chander, ACP CCRB, K. Murali Mohan, Inspector CCRB and all the Investigation officers have attended this review meeting.

# Rachakonda CP Conducted review meeting on rape & pocso act cases





**Neredmet; Media Express;** Rachakonda CP DS Chauhan, IPS has conducted a review me eting on Rape & Sec 4 & 6 of POCSO Act cases. For ensuri ng speedy disposal of cases of sexual offences under secti on 376, 376-A, 376-AB, 376B, 376-C, 376-D, 376-DA, 376-DB, or 376 E of IPC and POCSO Act (Sec.4 & 6) by the investigation officers within a period of 60 days from the date of registra tion of FIR. In Rachakonda Commissionerate a team was set up to monitor the progress of the cases and coordinate with all stake-holders in case of any interdepartmental issues causing delay in completion of investigation within the stipul ated period of 60 days.

With study increase in convic tion rate, Rachakonda secured 12 convictions in 2019, 13 co nvictions in 2020, 15 convic tions in 2021 and 17 convicti ons in the year 2022. After conducting frequent review meetings in Rachakonda with IOs and day to day monitoring with all stake-holders. As on 20-01-2023 the total UI cases of Rape & Sec 4 & 6 of POCSO Act cases were decreased from 253 to 63 up to 20.01.2023. thereby achieved 100% result in disposing of cases and received appreciation by the State Women Safety wing.

CP, Rachakonda appreciated all IOs for achieving 100% result in disposing of Rape & POCSO Act cases and instruc ted to finalize pending cases and file Charge sheets in stip ulated period. In this meeting DCP, Women safety wing M Venkateshwarlu, M Jagadeesh Chander, ACP CCRB, K Murali Mohan, Inspector CCRB and all the Investigation officers att ended this review meeting.

# వేధిస్తే వదిలిపెట్టరు!

- అత్యాచారం, పోక్సో కేసులపై దృష్టి
- దర్యాప్తు కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు
- 60 రోజుల్లోపే చార్జ్‌షీట్ దాఖలు
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: మహిళలను, అమ్మాయిలను వేధిస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. మహిళలపై అత్యాచారం, పోక్సో కేసులపై కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పోక్సో చట్టంలోని సెక్షన్–376, 376–ఏ, 376–ఏబీ, 376–బీ, 376–సీ, 376–డీ, 376–డీఏ, 376–డీబీ, 376–ఈ కింద నమోదైన లైంగిక నేరాల కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆయా కేసుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. త్వరితగతిన కేసులను దర్యాప్తు చేయడంతో పాటు అంతర్గత



మాట్లాడుతున్న రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్

శాఖల మధ్య సమస్యలు ఉంటే వాటిని సమన్వయ చేస్తుందని తెలిపారు. దీంతో కేసుల దర్యాప్తులో జాప్యం తగ్గడంతో పాటూ ఎఫ్ఐఆర్ నమోదైన తేదీ నుంచి 60 రోజుల వ్యవధిలో విచారణ అధికారులు (ఐఓ) ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. ఫలితంగా నేరనిరూపణ (కన్విక్షన్)లు పెరగుతాయన్నారు. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో 2019లో 12, 2020లో 13, 2021లో 15, 2022లో 17 ఈ తరహా కేసులలో కన్విక్షన్లు వచ్చాయని తెలిపారు. ప్రతి రోజూ ఆయా విచారణాధికారులతో సమీక్షా సమావేశం కారణంగా విచారణలో ఉన్న అత్యాచారం, పోక్సో కేసుల సంఖ్య 253 నుంచి 63కు తగ్గిపోయినట్లు తెలిపారు. అత్యాచారం, పోక్సో కేసుల పరిష్కారంలో వంద శాతం ఫలితాన్ని సాధించిన కమిషనరేట్‌గా రాష్ట్ర మహిళా భద్రతా విభాగం నుంచి ప్రశంసలు అందుకుందని గుర్తు చేశారు. సమావేశంలో మహిళా భద్రతా విభాగం డీసీపీ ఎం వెంకటేశ్వర్లు, సీసీఆర్బీ ఏసీపీ జగదీష్ చందర్, ఇన్‌స్పెక్టర్ మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 60 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలి

## ఫోక్సో, లైంగిక దాడుల కేసులపై సమీక్ష నిర్వహించిన రాచకొండ సీపీ చౌహాన్



సిటీబ్యూరో, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : ఫోక్సో, లైంగిక దాడులకు సంబంధించి 60 రోజుల్లో కేసుల దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్లు వేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ స్టేషన్ హౌస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫోక్సో, లైంగిక దాడులకు సంబంధించిన కేసుల దర్యాప్తు, పెండెన్సీలకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జనవరి 20వ తేదీ నాటికి 253 కేసులను 63కి తీసుకుచ్చి వేగంగా కేసులను దర్యాప్తు చేసి 100శాతం కేసుల దర్యాప్తు చేస్తున్నారని రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ విభాగం నుంచి రాచకొండ పోలీసులు ప్రశంసలందుకున్నారన్నారు. కేసుల దర్యాప్తుతో పాటు నిందితులకు శిక్షల శాతాన్ని పెంచాలని, 2019లో 12, 2020లో 13, 2021లో 15, 2022లో 15 కేసులలో శిక్షలు పడ్డాయని, దీనిని మరింతగా పెంచాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు 100 శాతం కేసులను పరిష్కరిస్తూ నిర్ణీత సమయంలో చార్జిషీట్‌లు దాఖలు చేయాలన్నారు. కేసుల దర్యాప్తులో వివిధ విభాగాలతో సమన్వయం చేస్తూ, కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా కమిషనరేట్‌లో మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు, సీసీఆర్‌బీ ఏసీపీ జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం, పోక్సో కేసుల్లో.. వందశాతం ఫలితాలు

నేరేడ్‌మెట్: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చోటుచేసుకున్న అత్యాచారాలు, పోక్సో కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చేసి వందశాతం ఫలితాలు సాధిస్తున్నామని సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. కమిషనరేట్‌లో శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఠాణాలో నమోదైన ప్రతి కేసు విచారణను 60 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారుల్ని కోరారు. ఏమైనా సమస్యలు తలెత్తితే.. కొత్తగా ఏర్పాటుచేసిన మానిటరింగ్ బృందం సాయం తీసుకోవాలని సూచించారు. 2019లో నమోదైన 12, 2020లో 13, 2021లో 15, 2022లో 17 కేసుల్లో నిందితులకు శిక్షపడేలా కృషి చేశామన్నారు. మహిళా సంరక్షణ విభాగం డీసీపీ వెంకటేశర్లు, ఏసీపీ జగదీశ్‌చందర్, ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్ పాల్గొన్నారు.